ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

★ ఉదయం Regd. A-389.

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
క్యాజూయిల్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥18 4-00
100 అం॥ 12 వెలలు 8-00
కాంపెనీలు పెండరుకొరకు నోటీసులు 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

110604

తేదీకై నిరీక్షించండి!
త్వరలోనే ఆరంభం
ఆల్స్
అండర్ గ్రౌండ్ ఎయిర్ కండిషన్డ్ రెస్టారెంట్
సికిందరాబాద్ స్టేషను ఎదుట
(అల్పాహోటల్ వారి మేనేజిమెంటు క్రింద)
ఫోన్: 74211
(Jamsheed)

సంపుటి: 3 సంచిక 210 * సికిందరాబాద్ 5-5-1963 ఆదివారం * 8 పేజీలు 7 నయాపైసలు

అధికారభాషా విధానంపై నెహ్రూ హామీ

హిందీ యేతర ప్రజల సమ్మతితో నేమార్పులు

'కొలంబో ప్రతిపాదనలు ఆమోదిస్తేనే చైనాతో చర్చలు'

చౌఎన్-లై లేఖకు నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, మే 4

కొలంబో ప్రతిపాదనలు పైపైన పూర్తిగా ఆమోదింపబడేంతవరకు చర్చలు అసంభవమని పునరుద్ఘాటిస్తూ గత నెల 21వ తేదీన చౌ ఎన్-లై పంపిన లేఖకు ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు ప్రధాని సమాధానం రెండు రోజుల క్రితం పెకింగ్‌కు పంపబడిందని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేసారు.

న్యూఢిల్లీ మే 4 (పి. టి. ఐ) అధికారభాషా పమ వ్యవహారాలలో ప్రభుత్వం తలపెట్టే మార్పు విషయంలో అయినా హిందీయేతర భాషలు మాట్లాడే ప్రజల అంగీకారాన్ని పొందడం జరగగలదని తన హామీని ప్రధాని నెహ్రూ నేడు పునరుద్ఘాటించారు.

అటు హామీ కావడంలో నిబంధనగా పేర్కొనడం వల్ల అసాధారణమైన క్లిష్ట పరిస్థితి ఏర్పడగలదని అదినంత్సంప్రదాయం కాబోదని ప్రధాని అన్నారు

అధికార భాషా విధుపై రాజ్యపరిషత్‌లో జోక్యం చేసుకొని ఈ విషయంలో పార్లమెంటు తలపెట్టినప్పుడు కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో ఉన్న వారికి తగిన రీతి వారికి ఏ విధమైన ఇబ్బంది కలగ రాదనే విషయం ప్రభుత్వం తన దృష్టిలో ఉంచుకొంటుందని ప్రధాని వివరించారు

1965 అనంతరం ఇంగ్లీషు భాష వాడుకకు రాజ్యాంగ సంబంధమైన అంతమును తొలగించడానికై ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు చాలాకాలం వరకూ విదేశ సంబంధాలనే కాక అంతస్సంబంధాలకు కూడా ఇండియాలో ఇంగ్లీషు వాడుకలో ఉంటుందని వ్యక్తిగతంగా నా అభిప్రాయం"అని శ్రీ నెహ్రూ అన్నారు

వాజిపేయి విమర్శ

అధికార భాషగా ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలనే రాజ్యాంగ నిబంధన అమలు జరపవలసినదే అయినా లేదని ప్రభుత్వాన్ని జన సంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజిపేయి విమర్శించారు.

హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడానికి గడువు నిర్ణయించాలని ఆయన కోరారు కేంద్రంలో హిందీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు

యధాస్థితిని కొనసాగించాలని స్వతంత్ర పార్టీ సభ్యుని సూచన

అధికార భాషా విషయంలో ప్రస్తుత స్థితినే రాజ్యాంగ సవరణ ద్వారా యథాతథంగా కొనసాగించాలని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రత్న స్వామి అన్నారు

బిల్లుకు శ్రీ సంతానం సమర్థన

ఇంగ్లీషు సంయుక్తాధికార భాషగా కొనసాగింపు హిందీ భాషయే ప్రధానమైన కరమణమని హిందీ మాట్లాడే వారికి తమ భాషలోను తమసామర్థ్యంలోను విశ్వాసమే ఉంటే తమ నెవరో చిన్న చూపు చూస్తున్నారనే భావ

(మిగతా 7వ పేజీలో)

'ఇంగ్లీషు రాగానే గొప్పవార మనుకునే తత్వం తగదు'

ఇంగ్లీషు రాదనుకొంటే కొందరు అధికులమని ఇంగ్లీషు వచ్చినవారు చేటికి మన దేశంలో కొనసాగిస్తున్నారని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో అన్నారు

ఇది అవాంఛనీయమైన "మన పత్వం" అని ఆయన అన్నారు. "పరదేశీయుల తన వళ్ళ ఇంగ్లీషు వాడిని అలుసిందునట్లు కాకు కూడా ఈ మన పత్వం అవ్వింది అని ఆయన అన్నారు.

అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగింపును కాను వ్యతిరేకించడం సంకుచిత జాతీయ వాద దృక్పథంతో కాదని ఇంగ్లీషు వచ్చిన వారికి మిగతా ప్రజలకు మధ్య పెద అఖాతం ఏర్పడినందువల్లనే దానిని వ్యతిరేకిస్తున్నానని ఆయన వివరించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపైన దాడి

భారత దేశంలోకి 33 కుటుంబాల రాక

న్యూఢిల్లీ, మే 4 (పి. టి. ఐ) తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులు మమ నిరంతర హింసనున్నందుకు త్రిపుర నుంచి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్రమైన ఆందోళన తెలుపబడిందని, యిరాక లోక్ సభలో శ్రీ పి. ఆర్ చక్రవర్తి సభధ్యక్షుడి కొనివస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి, విదేశాంగ శాఖ డిప్యూటి మంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెప్పారు.

నాలాలి జిల్లాలో తూర్పు పాకిస్తాను లోనికి చెందిన దర్మపూర్ గ్రామం నుంచి 33 హిందూ కుటుంబాలు వరి పాడులను దాటి త్రిపురలో ప్రవేశించినది లేనిది తెలుపాలని శ్రీ చక్రవర్తి అడిగారు.

ఏప్రిల్ 1 వ తేదీనాటి 33 కుటుంబాలు త్రిపురకు చేరినట్టుగా డిప్యూటి మంత్రి సమాధానం చెప్పారు. ఈకుటుంబాల వారు భారత దేశంలో ప్రవేశించిన తరువాత తమ గృహాలపైన అధిక సంఖ్యాకులు దాడి చేశారని ప్రభుత్వాధికారులకు చెప్పారు. పైన తెలిపిన దాడి. అధిక సంఖ్యాక ప్రజలు ముందుగా విస్తరించుకొని జరిగిన చర్య అని వారు. అన్నారు.

ఇక్కడికి వచ్చిన కుటుంబాలవారు

(మిగతా 7వ పేజీలో)

ఫ్రాంకోజ్లోన్ అస్వస్థత

మాస్కో, మే 4 (రాయిటర్)

రష్యా కమ్యూనిస్టుపార్టి నాయకులు సెంట్రల్ కమిటీ సెక్రటరీ అయిన శ్రీ ఫ్రాంకోజ్‌లోన్ అస్వస్థులై పక్షం పెంట్రల్ కమిటీ ప్రకటించినది రష్యా కమ్యూనిస్ట్ పార్టి నాయకులు అస్వస్థులైన విషయాన్ని ప్రకటించడం అపూర్వం

సెంట్రల్ కమిటీ ప్రకటనను ప్రధాన పత్రిక ప్రచురించింది అస్వస్థులు ఉన్న కారణంగానే ఆయన మేడే వేడుకలలో పాల్గొనలేకపోయారని సెంట్రల్ కమిటీ పేర్కొన్నది

ఆయన పక్షవాతంతో బాధ పడుతున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నట్టు పశ్చిమరాజ్యాల పత్రికా వర్గాలలో వార్త వ్యాపించింది

గత సంవత్సరం ఆయన హృద్రోగంతో బాధ పడ్డారని, రెండువేలుగా ఆయన మాస్కోలో కనిపించడం లేదని తెలుస్తున్నది

రష్యా ప్రభుతులతో చర్చలు సోమవారంనాడు లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ మే 4

బ్రిటిష్ ప్రధాన సేనాని లార్డ్ మౌంట్ బాటెను బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి డంకనుండిపే. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌లతో కాను జరిపిన చర్చలపై ప్రధాని నెహ్రూ సోమవారం లోక్ సభ మంగళవారం రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తారు ఈ చర్చల ఫలితంగా కేంద్ర మంత్రి టి టి కృష్ణమాచారి విదేశ పర్యటన నిర్ణీతవిధంగా కొనసాగగలదని పర్సు వారాంతంలో కాని లేక మే 9వ వారం మొదటో కాని ఆయన విదేశాలకు బయలుదేరి వెళ్ళగలరని తెలుస్తున్నది

ఆగస్టులో నేపాల్ రాజదంపతులు ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, మే 4

నేపాల్ రాజదంపతులు వచ్చే ఆగస్టు నెలలో ఇండియాలో పర్యటిస్తారు ఇందుకు బదులుగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నవంబర్‌లో నేపాల్ సందర్శిస్తారు

నేపాల్ రాజదంపతులు ఆగస్టు నెల ఆఖరు వారంలో ఇండియా రానున్నారని విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియ చేసారు

వారు ఇండియాలో పదిరోజులపాటు పర్యటించి ఆ పిదప, ఇజ్రాయెల్‌కు వెళతారు

నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు డాక్టర్ తులసి గిరికూడా మహేంద్ర రాజుతో పాటు భారతదేశానికి వస్తారు

అల్జీరియాకు నాసర్ ఆగమనం

అల్జీర్స్, మే 4 (ఎ ఎఫ్ పి)

ఈజిప్టు అధ్యక్షుడు అధ్యక్షుడు నాసర్ తన ప్రత్యేక నౌక "అల్ జమాలియా"లో ఈ ఉదయం ఇక్కడకు చేరుకున్నారు

నౌకనుండి దిగగానే అధ్యక్షుడు బెన్‌బెల్లా కు అల్జీరియా ప్రధాని హార్దిక స్వాగతం చెప్పారు

ఓడ రేవులోకి నౌక రాగానే అల్జీరియా విమానదళాలకు చెందిన రష్యన్ మిగ్ జెట్ ఫైటర్లు విమానాలలో ఎగిరాయి. రేవుకు దూరంగా అశ్వారూఢులై నిలిచిన్న ఓడలు అధ్యక్షుని నౌక రాగానే సెలుపు మోగించాయి గౌరవ పురస్సరంగా అయిదవందనం జరిగింది

అధ్యక్షుని ఆగమనం పురస్కరించడానికి పండోపదంగాలుగా ప్రజలు తీరం అంతటా గుమికూడారు.

అనేక ముఖ్య సమస్యలపై అంగీకారం

బెల్ గ్రేడ్‌కు వెళుతూ డీన్‌రస్క్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 4 (పి.టి.ఐ)

భారత ప్రభుత్వంతో తాను చర్చలు జరిపిన ఫలితంగా పెక్కు సమస్యలపై అంగీకారం కుదిరినట్లు అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ నేడు ఇక్కడ అన్నారు.

అయితే అని ఏ సమస్యలో ఆయన వెల్లడించలేదు

బెల్ గ్రేడ్‌కు వెళుతూ మధ్యలో ఆగి విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

మేము చర్చలు కొనసాగించవలసిన "సమస్యలు" ఇంకా ఎన్నో ఉన్నాయని కూడా ఆయన అన్నారు

అని ఏ సమస్యలు అని ప్రశ్నించగా "అమెరికా ఇండియా మొదలైన పెద్ద రాజ్యాలు చర్చలు జరపవలసినవి ఎప్పుడూ ఎన్నో ఉంటాయి" అని మాత్రం రస్క్ సమాధానమిచ్చారు

కాశ్మీర్‌పై ప్రధాని నెహ్రూతో జరిపిన చర్చల గురించి వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

అమెరికా వైమానిక దళ విభాగం సందర్శన

నేపాల్ లఢక్‌లలో అగ్రస్థావరాలలో గల భారత సైనికులకు వలసిన సరఫరాలు అందజేసే బృహత్కార్యక్రమంలో కలసి కట్టుగా పనిచేస్తున్నందుకు అమెరికా, భారత వైమానిక దళ సభ్యులను రస్క్ కొనియాడారు

సరఫరాల కార్యక్రమ నిర్వహణ కుగాను-130 రకాలా విమానాలను పదింటిని అమెరికా అరువుగా ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే

ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ఈ విభాగమే కాంగోలో పాల్గొన్నదని రస్క్ అన్నారు

పాలం విమానాశ్రయంలో వీడ్కోలు

ఆర్థిక, రక్షణ సమన్వయశాఖా మంత్రి శ్రీ టి. కృష్ణమాచారి, విదేశాంగ శాఖ సెట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ యం కె దేశాయ్ ఫ్రెంచ్ రాయబారి శ్రీ యస్. ఎస్. అమెరికా రాయబారి శ్రీ కె. గాల్‌బ్రైయిత్ శ్రీమతి గాల్‌బ్రైయిత్ ప్రభృతులు పాలం విమానాశ్రయంవద్ద రస్క్ దంపతులకు వీడ్కోలు చెప్పారు.

శ్రీ భటాచార్జి అప్పీలు

పరిశీలనకు పాక్ సుప్రీమ్ కోర్టు అంగీకారం

ఢాకా, మే 4 (పి టి ఐ)

ఢాకా హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకొనడానికి అనుమతి కోరుతూ శ్రీ ఫ్లీట్ నెట్ కల్నల్ భట్టాచార్జి సమర్పించుకొన్న పిటిషను పరిశీలనార్థం పాకిస్తాన్ సుప్రీమ్‌కోర్టు నేడు స్వీకరించింది

లాహోర్‌లోని సుప్రీమ్‌కోర్టు విన్న ఈ పిటిషను పరిశీలించింది

ఢిల్లీనుండి బొంబాయికి శాండిస్ రాక

బొంబాయి, మే 4

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి డంకన్ శాండిస్ నేటి రాత్రి న్యూఢిల్లీనుండి బొంబాయికి వచ్చారు మహారాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఆర్ సి జోషి బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ శాండిస్, విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు

రాష్ట్రంలో బస్సుఛార్జీలకు గరిష్ఠ పరిమితి

ప్రభుత్వ ఆదేశం ముసాయిదా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 4

రాష్ట్రంలో బస్సులలోవసూలు చేయగలఛార్జీల గరిష్ఠపరిమితిని నిర్ణయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించినది

ప్రభుత్వం జారీ చేయనున్న ఆదేశం ముసాయిదాను నేడు ప్రకటించారు

హైదరాబాదు మే 4

ఆంధ్రప్రదేశ్‌లో బస్సులగరిష్ఠచార్జీలను నిర్ణయించే విషయంలో రాష్ట్ర రవాణా సంస్థకు దిగువ పేర్కొన్న ఉత్తర్వు ముసాయిదాను జారీ చేయడానికి తలపెట్టబడింది ఈ ముసాయిదా 1963 జూన్ 5వ తేదీన కాని ఆ తరువాత కాని పరిశీలించ బడుతుంది. ఈ తేదీలోగా ఎవరి వద్దనుంచి ఐనా ఆక్షేపణలు కాని సలహాలు కాని వచ్చినట్లయితే వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తుంది ఆక్షేపణనూ సలహాలూ హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోం శాఖలోని 3వ కార్యదర్శి పేర పంపాలి

ముసాయిదా ఉత్తర్వు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బస్సులకు దిగువ పేర్కొన్న గరిష్ఠ ఛార్జీలను నిర్ణయించడానికి రాష్ట్ర రవాణాసంస్థకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇందు మూలంగా ఉత్తర్వు జారీచేస్తున్నారు.

సాధారణ బస్సులు

1. కొన్ని పర్వతమలు గల పట్టణ ప్రాంతాల్లోతప్ప ఇతర జిల్లా ప్రాంతాలలోని మెదాలాలో రోడ్డుపైన 1కి మీటర్ 18 పైసలు నయాపైసలు

అయితే 6కిలో మీటర్లకన్నా తక్కువగా వున్న దూరానికి 25 నయాపైసలకు మించకుండా చార్జీ వసూలు చేయవచ్చు

అంతేగాక ఈ క్రింద పేర్కొన్న వాటికు ఏకెన్న రూట్లలో 1కి మీటరు 18 4.40 నయాపైసల రేటు కొన్నవి చార్జీ వసూలు చేయవచ్చు.-

1. ఇప్పుడు నుండి వరకూ చంద్రపురానికి.
2. కొనవరం నుంచి భద్రాచలానికి
3. కొనవరం నుంచి దుమ్మగూడానికి
4. భద్రాచలం నుంచి వెంకటాపురానికి

పైన పేర్కొన్న ఏకెన్న రూటులో 10 కిలో మీటర్లకు తక్కువగా వున్న దూరానికి 40 నయాపైసలకు మించకుండా చార్జీ వసూలు చేయవచ్చు.

2. తిరుమలై - తిరుపతి ఘాట్ రోడ్డులో తప్ప మిగతా ఘాట్ రోడ్డు పైన కిలోమీటర్ 18 5 నయాపైసలు

అయితే 6 కిలోమీటర్లకన్నా తక్కువవున్న దూరానికి 40 నయాపైసలకు మించకుండా చార్జీ వసూలు చేయవచ్చు.

3. తిరుమలై-తిరుపతి ఘాట్ రోడ్డు

(మిగతా 7వ పేజీలో)

బోస్ కమిషన్ సిఫార్సులపై న్యాయనలహాదారుల నివేదిక

ప్రతిపక్షాల చేజిక్కిన ప్రతుల పరిశీలనకు ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, మే 4 (పి టి ఐ)

వివియన్ బోస్ కమిషన్ సిఫార్సులపై న్యాయనలహాదారుల నివేదిక మొదటిభాగమనే పేరుతో కొందరు ప్రతిపక్ష సభ్యులకు అందిన కొన్ని పత్రాలను పరిశీలించడానికి తొలుత అయిష్టత చూపినప్పటికీ ఎట్టకేలకు ప్రభుత్వం నేడు అంగీకరించింది.

పత్రికా శ్రేయస్సుకు భంగకరమనే కారణాలను పేర్కొని ఈ నివేదికను ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించలేదు

పార్లమెంటు ఉభయ సభలలోను కమ్యూనిస్టు సభ్యులు తమకీ నివేదిక ప్రతులు పోస్టుద్వారా అందినట్టుతెలుపుతూ సంచి, అని పరైనని అవుపో వాదోదృఢీకరించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కొందరు కాంగ్రెస్ సభ్యులు కూడా ప్రభుత్వాన్ని అదేవిధంగా అభ్యర్థించారు.

యునెస్కో సమావేశం

నేడే ఇందిరాగాంధి పారిస్ పయనం

న్యూఢిల్లీ మే 4 (పిటిఐ)

యునెస్కో కార్య నిర్వాహక వర్గం సమావేశానికి హాజరయే నిమిత్తం శ్రీమతి ఇందిరాగాంధి రేపు పారిస్ వెళుతున్నారు ఈ నెల 18వ తేదిన తిరిగి ఆమె ఢిల్లీ వస్తారు

మేల్కొనండి, లేవండి. లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించకండి

నెహ్రూతో శాండిస్ తుదిచర్చలు

న్యూఢిల్లీ మే 4

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాండిస్ నేడు ఇక్కడ, ప్రధాని నెహ్రూతో తన తుదిచర్చలు జరిపారు చర్చలు ఒక గంటసేపు సాగాయి ముఖ్యంగావారు కాశ్మీర్ సమస్యను చర్చించినట్లు తెలుస్తున్నది సర్దార్ స్వరణ్ సింగ్, యం కె దేశాయ్ గుణదేవియా వర్ పాల్ గోర్ బూత్ కూడా చర్చలకు హాజరైనారు

కంబోడియాకు చైనా సహాయం

ఫ్నాంపెను, కంబోడియా మే 4

కంబోడియా భద్రతదళాల పునర్నిర్మాణానికి తోడ్పడగలవని చైనా తన సంసిద్ధతను తెలియ చేసింది.

శ్రీ, పాల్ పిని హత్య జేయడానికి కుట్ర జరిగిన కారణంగా చైనా పై విషయాన్ని కంబోడియాకు తెలిపింది

"పాల్మ" వారి
సుప్రసిద్ధ
పానీయాలు
మళ్ళీ మార్కెట్‌లో దొరకుతున్నాయి
హెల్త్ ఆఫీసరు ఆమోదం పొందిన
ఈ పానీయాలు
మా ముఖ్య కెమిసు పర్యవేక్షణ క్రింద
మరింత శాస్త్రీయంగా
తయారు చేయబడుతున్నాయి

మామిడిపళ్ళమాధుర్యానికి నోచుకోనివేసవి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 4

విగరంలోమామిడి పళ్ళు భోగ వస్తువులుగా కూడా మారుతున్నాయి గత సంవత్సరం ఇదే కాలంలో రూపాయికి మూడు శేర్లు అమ్మిన ఈ ఏడాది కిలో రెండున్నరం దాకా అమ్ముతున్నారు

ఈ సంవత్సరం పళ్ళు దిగుమతులు కూడా బాగా తగ్గిపోయాయి

ఈ ఏడాది వాతావరణ పరిస్థితుల వల్ల కాపు బాగా దెబ్బ తిన్నదని చెప్పుకుంటున్నారు

ప్రభుత్వానికి అందిన సమాచారం బట్టి పరోక్షంగా ఉత్పత్తిలో ఈ సంవత్సరం మామిడి పళ్ళకాపు ఇరవై శాతం తగ్గిపోయిందని తెలుస్తున్నది

నగరంలోని పండ్ల వర్తకుల కథనం ప్రకారం. ఈ ఏడాది రోజుకు రెండు లారీలు మాత్రమే పండు తెస్తున్నారు నిరుడిరోజుల్లోముప్పై లారీలవరకుదాకా దిగుమతి అవుతుండేది అని తెలుస్తున్నది ఈ మాత్రం వరుకు అయినా ఈ వారం నుండి అభ్యమవుతూఉంది, సాధారణంగా మా మూలు కాపు కానిన రోజుల్లో నగర మార్కెట్లలో మేలిరకం మామిడిపండు మనగాయిరవు ఏప్రిల్ మొదటి వారం నుండే ఉంటూ ఉండేది

దేశంలో మంచి మామిడి పండ్లను ఉత్పత్తి చేసే కొద్ది రాష్ట్రాలలో మన రాష్ట్రం చెప్పుకోదగ్గది. రుచికరమైన అల్ఫన్సో పెద రసాలు బంగినపలి మొదలైన మేలిరకం మామిడిపండు నున్న రాష్ట్రం నుండి, మధ్యప్రదేశ్, కలకత్తా భోపాల్ మొదలైనవారుపంటి దూర ప్రాంతాలకు కూడా ఎగుమతి అవుతాయి విజయవాడ వంటి పెద్ద ఎగుమతి కేంద్రాలలో, మామిడిపండ్ల ఎగుమతులకు ప్రత్యేకంగా కొన్ని వ్యాగన్లు కేటాయించటం కూడా కద్దు. ఈ సారి పండ్ల ఉత్పత్తి బాగాఅడుగంటి వందున ఈ పరిస్థితులకు అవకాశం చిక్కింది కాదు.

రాష్ట్రంలో పాలుకు మామిడిపండ ఉత్పత్తి 5,51,000 టన్నులు అని అంచనా. ఉత్తమ మామిడిపండ్ల ఉత్పత్తి ప్రాంతాలైన చిత్తూరు (1 03 000 టన్నులు) కృష్ణా 98 000 టన్నులు) తూర్పు గోదావరి (78 000 టన్నులు) శ్రీ కాకుళం [50 000 టన్నులు] పశ్చిమ గోదావరి [57 00 టన్నులు] కడప [61,000 టన్నులు]

ఇందులో, 1 88,000 టన్నుల మేరకు ప్రతి సంవత్సరమూ మద్రాసుకు ఎగుమతి అవుతున్నాయి పశ్చిమ బెంగాలుకు [24,000 టన్నులు] ఒరిస్సాకు 15,000 టన్నులు బొంబాయికి 12,000 టన్నులు మైసూరు, మధ్యప్రదేశ్ ప్రాంతాలు ఒక్కొక్కదానికి 10 000 టన్నులు ఉత్తర ప్రదేశ్‌కు 9 000 టన్నులు ఢిల్లీకి 8,000 టన్నులు ఎగుమతి అవుతున్నాయి

ఈఎగుమతులనీజనవరి ఏప్రిల్ మాసాంతంలో పారంభమై జూను నెల సుమారువర కూ ఉంటుంది ఈ కాలంలో 75 శాతం ఎగుమతులు ఉంటాయి విజయవాడ నెల్లూరు పట్టణం చిత్తూరు, కడప ముఖ్యమైన ఎగుమతి కేంద్రాలుగా ఉన్నాయి మామిడి కాపులో ఎనభై శాతం ఈ సంవత్సరం పడిపోయింది కొన్ని అనుకూలమైన వాతావరణ పరిస్థితులు

(మిగతా 7వ పేజీలో)

వివాహాలకై కొత్త కొత్త రకాలు
భారీ ఎత్తున ఇప్పుడే వచ్చాయి
దేశీయ విదేశీయ వులెన్ సూటింగులు 100 శాతం
టెరిలీన్ షర్టులు, బుష్‌షర్టులు
నగరంలోవున్న సుప్రసిద్ధ వులెన్ హౌటరకు విచ్చేయండి
ఆర్. పెంటోజీ
పత్తర్ గట్టిరోడ్, హైదరాబాద్ ఫోన్ : 48769
(BAP)

పంచాంగం

ఆదివారం

5-5-1963

శ్రీ శోభకృత్తు సంవత్సర వైశాఖశుద్ధ ద్వాదశి పగలు 8-4 వరకు ఉత్తర ఉదయం 5-58 వరకు వర్జ్యం లేదు యమగండం 8-19 మొదలు 5-7 వరకు ద్వాదశి తిథి.

(అక్షరదు

వ్యాపారస్తులకు:- మార్కెట్టులందు రైతులకు:- వ్యవసాయ పాడి పశువులకు, చెటుపాటుటకు కోతలకు పశువులు ధాన్యములు కొనుటకు బావులు త్రవ్వుటకు అనుకూలము

మంచిచెడలు:- వృత్తి వ్యాపారాలకు స్నేహితులతో సంప్రదింపులకు లలిత కళలకు సినిమా రంగములో సంబంధమున్నవారికి అనుకూలము ప్రయాణాలకు, డబ్బు లావాదేవీలకు ముహూర్తి వివాహాలకు శుభం,

అష్టదుష్టసంఖ్యలు:-7-5-1

ఆంధ్రభూమి

ఆదివారం, మే 5, 63

ప్రాథమికసదుపాయాలు: పాలకవర్గ కర్తవ్యం

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యార్

మొన్న లోక్ సభలో ఒక ఆశ్చర్యకరమైన మాట చెప్పారు. పరిశుభ్రం చేసిన మురుగునీరు గా మారకుండ సరఫరా చేయడానికి ఒక పథకం ఉంది. దానిని అమలు పరచడానికి డబ్బుకొరత అడ్డు రావడం లేదట. పంపులు, నీటి గొట్టాలు, నీటిని వడగట్టే ఫిల్టరులు- మొదలైన సామగ్రి దొరకక పథకాలు ఆగిపోయాయట. ఆ సంగతి చెపుతూ మరొక మాట కూడా అన్నారు; గ్రామాలకు మంచినీటి సరఫరా పథకాలకు యింకా ఎక్కువ ధనాన్ని ప్లానింగ్ కమిషన్ కేటాయించే అవకాశం ఉందట. లోగడ మంజూరైన ధనంతో కొనడానికి సామగ్రి దొరకనప్పుడు- అదనపు కేటాయింపులు ఏం చేస్తాయి?

పాలకవర్గం వారు తడుచు అలాగే పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తుంటారు. ధనాన్ని మంజూరు చేయవలసింది పానింగ్ కమిషన్. దానిని విడుదల చేయవలసింది కేంద్ర ప్రభుత్వం. పథకాలను అమలు పరచవలసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ విధంగా అన్నీ పరస్పరాధారంగా ఉన్న వ్యవహారం కనుక ఒకవైపు ఆరోగ్యశాఖ మంత్రి ఇలా మాట్లాడితే మరొకవైపు ఆర్థిక శాఖ మంత్రి ఇలా మాట్లాడుతారు. ఇలా ఎందుకు జరుగుతుంది? ఎవరు ఎవరికి సమాధానం చెప్పాలి? ఎవరు ఎవరిని నిలదీయాలి? ఎవరు ఎవరిని సమర్థించాలి? ఎవరు ఎవరిని వ్యతిరేకించాలి? ఇవన్నీ ప్రజలకు అర్థం కావడం లేదు. ఇవన్నీ ప్రజలకు ధర్మసందేహాలు కలిగించడం ఎవరి ప్రయోజనం? చర్య తీసుకోలేని పెచ్చరికలు నిష్ప్రయోజనం. చక్కెర పరిశ్రమ సమృద్ధిగా ఉందని అధికారులు ప్రకటిస్తారుగాని, మార్కెటులో దొరుకుతున్నదో లేదో అనే యథార్థాన్ని తెలుసుకోడు ప్రభుత్వ ప్రకటనచూసి సంతోషించాలా? పరిగ్రాదానికి వ్యతిరేకంగా యథార్థస్థితి ఉందని బాధ పడాలా? ఎవరి దగ్గరకు వెళ్ళి ఫిర్యాదు చేయడం? పరిస్థితిని చక్కదిద్దే నాథుడెవరు? సామాన్యుడి కంటా అయోమయం. బ్యూరోక్రసీ రాజ్యం కాబట్టి ప్రత్యేకంగా ఏ ఒక్కరూ బాధ్యులు కారు.

ప్రణాళికా విజయాల గణాంక వివరాలు ఎన్ని ప్రకటించినా, చివరిలో అన్నింటికీ గీటురాయి ఒక్కటే సామాను డి నిత్య జీవితంలో యీతిబాధలు తగ్గడం. కొన్ని ప్రాథమిక సమస్యలైనా పరిష్కరించబడడం అవేవీ జరగకపోగా యీతిబాధలు రోజు రోజుకీ ఎక్కువవుతున్నాయి. ఆ పరిస్థితిని పాలకవర్గం గురించి కనీసం సాంఘిక వ్యతిరేక శక్తులనైనా అదుపులో పెట్టడానికి తీవ్ర చర్యలు తీసుకోవడం అవసరం

ఈ నెలాఖరులో కాస్ట్రో అల్జీర్స్ సందర్శన

అల్జీర్స్ మే 4 (ఎ.పి)

క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో ఈ నెలాఖరులో అల్జీరియా సందర్శించనున్నట్టు తెలుస్తున్నది. ఆయన ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న విషయం పాఠకులకు విదితమే. రష్యా నుండి నేరుగా వెనుకా కాస్ట్రో అల్జీరియా సందర్శించగలరని అధికార వర్గాల వారు అన్నారు

క్యూబా వెళ్ళేముందు కాస్ట్రో పెకింగ్ కూడా సందర్శించగలరని ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. అయితే ఈ వార్త ధ్రువీకృతం కాలేదు

ఈ నెల 24 తో ఆయన రష్యా పర్యటన ముగుస్తుందని ఈ వర్గాల వారు అంటున్నారు.

దక్షిణ చిలీలో అగ్నిపర్వతం ప్రేలుడు

శాంటియాగో, మే 4 (ఎ. పి)

దక్షిణ చిలీలో ఒక అగ్నిపర్వతం భయంకర ప్రళయం సంభవిస్తూ పేలుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రళయం సంభవించి ఇప్పటికి ఆరుగురు మరణించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ వార్త ధ్రువీకృతం కాలేదు

ఈ నెల 24 తో ఆయన రష్యా పర్యటన ముగుస్తుందని ఈ వర్గాల వారు అంటున్నారు.

జార్జ్ మైదానంలో కంట్రోల్ కమిషన్

విమానాలపై కాల్పులు

వియంటైన్, మే 4 (రాయిటర్)

ఫ్రాంగ్ పవాన్ సమీపంలోదిగిన అంతర్జాతీయకంట్రోల్ కమిషన్ హెలికాప్టర్లు రెటిపై పాథెట్ లావోదళాలు మరతుపాకులతో కాల్పులు జరిపినట్టు అభిజ్ఞ వర్గాలవారు నిన్న ఇక్కడ తెలిపారు.

ఫ్రెంచి రెజిమెంటు వారితోపాటు ఈ హెలికాప్టర్లలో విలేకరులు పాథెట్ లావో దళాల వశంలో ఉన్నారని కూడా ఈవర్గాలవారన్నారు

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ లోని పోలెండు ప్రతినిధులు ఫ్రెంచి వైమానిక విభాగ ప్రతినిధి ఆరుగురు నిలిచి ఉన్నట్టు నిశ్చయపరిచారు తెలుస్తున్నది మొన్నటి గని ప్రమాదంలో మరణించిన ఫ్రెంచి పార్లమెంటు తీసుకురావడానికై ఈ హెలికాప్టర్లు అక్కడి రోడ్డుపై దిగాయి

ఈ హెలికాప్టర్ల నుండి బయటకు దిగగానే పాథెట్ లావో సైనికులు మరతుపాకులు పెట్టి కాల్పులు జరపారని సార్జంట్ సైమన్ చెప్పినట్టు ఈ వర్గాల వారు అన్నారు ఒక హెలికాప్టరు పేలిపోయింది

తటస్థవర్గ సైనిక దళాధిపతి జనరల్ కాంగ్ లె ప్రధాన కార్యాలయానికి వారంట్ సైమన్ తప్పించుకువచ్చి అక్కడి నుండి వియంటెన్ చేరినట్టు ఈ వర్గాల వారు అన్నారు అయితే ఫ్రెంచి అధికారులు ఈ విషయాన్ని వెంటనే ధ్రువీకరించలేదు

అమెరికా వ్యాఖ్య

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్కు చెందిన రెండు హెలికాప్టర్లను పాథెట్ లావో సైనికులు కూల్చివేసినట్టు తొలివార్తలవల్ల తెలుస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న వాషింగ్టన్లో అన్నారు

ఇది చాలా తీవ్రమైన దురదృష్టకరమూ అయిన పరిణామం అని ఈ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

రోడసీ పరిశోధన క్రమబద్ధంపై సమితి సంఘంచర్చల వాయిదా

ఐక్యరాజ్యసమితి, మే 4 (రాయిటర్)

రోడసీపరిశోధనను క్రమబద్ధంచేయడానికై సమితి గతమూడు వారాలుగాజేసిన యత్నాలన్నీ అమెరికా రక్షణ్యాలు పరస్పరం విరుద్ధాభిప్రాయాలు వెలిబుచ్చడంతో నిన్న పూర్తిగా ధ్వంసమయ్యాయి

రోడసీ పరిశోధనాకార్యక్రమంలో ఒక నిర్దిష్టమైన విద్యుత్కరణాన్ని పాటించాలని అమెరికాకు ఉన్నట్టు కనిపించనందువలనే ఈవిషయంలో తమ నిర్ణయం వెలువడలేదని రష్యా ప్రతినిధి ఆరోపించారు.

ప్రకటించిన అభిప్రాయాలను పరిశీలించగా అమోదించదగినదంతా అమోదయోగ్యమూ అక్రమమూ అయిన రీతిలో వీటోప్రయోగించడానికి రష్యా యత్నిస్తున్నదని అమెరికా ప్రతినిధి ప్రకటించారు

25 రాజ్యాలుగల సమితి ఉపసంఘం సమావేశం బాయిబాబేముందు ఈ ఆరోపణ ప్రత్యారోపణలు జరిగాయి నిర్దిష్టమైన అభివృద్ధి ఏమీ సాధించకుండానే ఈ సమావేశం వాయిదాపడింది

ఈ ప్రతిష్టంభనపట్ల విచారం వ్యక్తం చేస్తూ, రోడసీ పరిశోధన కార్యక్రమంలో సాంకేతికాభివృద్ధిసాధిస్తూ క్రమబద్ధంచేయకుండా ఉండనియలేదని హోలెండ్ ప్రతినిధి అన్నారు.

సిరియా మాజీ అధ్యక్షుడు కుద్సీ అరెస్టు

బీరట్ మే 4 (పి పి)

సిరియా మాజీ అధ్యక్షుడు కుద్సీని అరెస్టుచేసి దమాస్కస్ పిమిపాలగల మిలిటరీ జైలుకు తీసుకువెళ్ళినట్టు వేడు ఇక్కడ తెలియవచ్చింది

గత మార్చి నెలలో సైనిక విప్లవం సంభవించిన ఫలితంగా కుద్సీ పదవీభ్రష్టుడయినవిషయం పాఠకులకు విదితమే

ఆజిస్టుండి సిరియాకు వేసేసిన చేరంపై ఇతర 21 మంది రాజకీయ వాయకులతోపాటు ఈయనపనుకూడా ప్రత్యేక వ్యాయస్థానం విచారిస్తుంది

పాట్నాలో తుఫాను బీభత్సం

పాట్నా, మే 4 (పి టి ఐ)

నిన్నరాత్రి ఒకగంటసేపు పెనుగాలి వీచింది భారాపాతంగా వర్షంకురిసింది అనేక పెద్దవృక్షాలు నేలమీదపడ్డాయి ఇండ్లకప్పులు గాలికి కొట్టుకొనిపోయినవి. తంతి వార్తాప్రసారాలు ఆగిపోయినవి వాలుగుగంటలు పట్టణమంతా కారుచీకట్లు క్రమ్మివాయి.

పాట్నా మధ్యప్రాంతంలో ప్రేజరీ పరిసరాలలో విద్యుద్వర్తి నిలిచిపోయింది ఇక్కడ రెండు దినపత్రికలు మూడు పత్రికాకార్యాలయాలు ఉన్నవి తుఫాను ఉధృతము వర్షపు ముమ్మరము తగ్గినవ తరువాత అర్ధరాత్రికి విద్యుత్ సంధ్రాలు మరామత్తు చేయబడినవి

అంధకారంలోఆవరించబడిన ఆకాశంలో అప్పుడప్పుడు మెరుపులాంతి ప్రకాశించింది.

కచ్చాపనివేళల గృహాలకు విశేషంగా నష్టంకలిగింది ఇంకాపూర్తి వివరాలు తెలియలేదు

బదరీనాథ్ యాత్రమార్గం మరమ్మతులు

లక్నో, మే 4 (పిటిఐ)

బదరీనాథ్ పుణ్యస్థలానికి వెళ్ళదలచుకున్న యాత్రికులు యీ తడవ మామూలు కోవలోనిదని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఋషీకేశ్ నుంచి జోషిమఠంవరకు దేవాలయం చాలా వెళ్ళే మార్గంలో కొండలు ఎగిలి రాళ్ళుదొర్లి ప్రమాదకరంగా వుండని పెచ్చరిక చేసూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

కొండలపై నగల తీర్థయాత్రాగడువు బహు స్వల్పం రోడ్ల వైశాల్యమును పెంచటం బాటిని మరమ్మత్తు చేయటం త్రిగుణంగా పూర్తి చేయాలి

మోటారు కార్ల రాకపోకలు యిక్కడ చాలా కష్టంగా వుంది మూలాన్ని నిర్మించటానికి ఉపయోగిస్తున్న భారీ యంత్రాలు రోడ్డు పని దేనిమన్న కూలిలు రవాణా మకరంగా కొనసాగటానికి ప్రతిబంధకాలు అనిపైప్రకటనలో వుంది

జాతి వివక్షతా ప్రతిఘటనోద్యమం:

అలబామా రాష్ట్రంలో మరి 700 మంది నీగ్రోల అరెస్టు

బర్మింగ్ హామ్ (అలబామా) మే 4 (రాయిటర్)

నిన్న ఇక్కడ తిరిగి ప్రదర్శనలు జరిపిన వందలాది నీగ్రోలను చెదరగొట్టేనిమిత్తం పోలీసులు లాఠీలను జాగిలాలను ఉపయోగించారు

మూక ఉన్మాదిగా ప్రదర్శకుల అరెస్టుల సందర్భంగా నిన్న 700 మంది ప్రజలు అరెస్టు అయినారు

ప్రదర్శనలు జరుపుతున్న నీగ్రో యువకులపై అగ్నిమాపకదళం వారు నీరు చిమ్మారు అప్పటికీ ప్రదర్శకులు అగనందున, పోలీసులు వలుపారు హెచ్చరించిన మీదట ప్రదర్శకులపై బలప్రయోగం చేశారు

వర్ణవివక్షతను తొలగించాలని నీగ్రోలు జరిపిన ప్రదర్శనల పరంపరలో నిన్నటి దినం 1000 మంది నీగ్రోలు అరెస్టు చేయబడినారు వీరిలో సగం మంది ఆరు సంవత్సరాలమంచి వదహారు సంవత్సరాలలోపు వయసుగల విద్యార్థులను అరెస్టుచేసి జైలులో వుంచారు

అసమ్మతి ప్రదర్శనలు పొరుగరం కాగానే రెండవవారు పోలీసులు నీగ్రో గుంపులపైన ఆలీషేషన్ కుక్కలను వుసిగొల్పారు. గుంపులు చెదరిపోవాలని పోలీసులు హెచ్చరికలు చేశారు. నీగ్రో యువకులు యీ ప్రకటన ప్రదర్శనలలో ధైర్యంతో విజృంభించారు 200 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రదర్శకులు ఉత్సాహంతో కేకలేస్తూ బిగ్గరగా పాటలు పాడుతూ వీధుల వెంట తిరిగారు ప్రదర్శకులలో ఒకవర్గ వాయకుడు తన చేతిలో జైలిల్ గుర్తుంచాన్ని తిప్పుతూనివచ్చాడు పూర్ణేరంపులో పాల్గొనటానికి ఒక స్త్రీ వాలుగు సంవత్సరాలు వయసుగల తన బాలికను వెంట తీసుకొని వచ్చింది

ప్రదర్శకుల్ని పోలీసులు చెదరగొట్టుతున్నప్పుడు లాఠీలు విరిశారు. ఇద్దరు పోలీసులు పత్రికా ఛాయాగ్రాహకుడు గాయపడినారు. గాయపడిన పోలీసులను ఆసుపత్రిలో చేర్చారు.

కాలనేరస్థుల కోర్టు జడ్జి మిస్టర్ టాల్ బాట్ విల్లిస్ గురువారంనాడు ప్రదర్శనలలో రెండవ పాత్రిగా నాల్గోన్న బాలనేరస్థు లెవ్వరికీ శిక్షలు విధించినట్టు అన్నారు

విద్యార్థులు ప్రదర్శనలలో పాల్గొనటం ప్రమాదకరం

నీగ్రోలకు యితరులతోపాటు సమానమైన హక్కులు, అవకాశములు నిరాకరింపబడటంవల్ల సంఘర్షణ జరుగవచ్చునని మిస్టర్ రాబర్ట్ కెన్నెడీ, అటార్నీ జనరల్ వాషింగ్టన్లో ఒక పత్రికా ప్రకటన చేశారు విద్యార్థులు నిరసనగా ప్రదర్శనలలో పాల్గొనటం ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు.

యుద్ధంలో ఓడిపోయే అవకాశం కలదని రష్యా ఒప్పుకున్నదట

సోవియెట్ సైనిక రచనల పరిశీలనపై అమెరికా సైనికదళం అధికారి అభిప్రాయం

వాషింగ్టన్ మే 4 (ఎ పి)

యుద్ధంలో తనకు ఓటమి సంభవించే అవకాశం కలదని సోవియెట్ యూనియన్ ఇప్పుడు తొలిసారిగా ఒప్పుకున్నదని రష్యా సైనికపాఠశాలకు సంబంధించిన పుస్తకాలను పరిశీలించిన అనంతరం అమెరికా సైనిక దళం అధికారి నిర్ణయించారు.

పీపులు, హైడ్రోజన్ బాంబుల యుగంలో అనుసరించవలసిన యుద్ధ తంత్రం గురించి సోవియెట్ అధికారుల వరలో కేవలాభిప్రాయాలు పరస్పరవిరుద్ధంగా కూడా తోస్తున్నదని ఆయన పేర్కొన్నారు

సోవియెట్ యూనియన్ అనుసరిస్తున్న సైనిక విధానాలపై 19వ శతాబ్దపు తత్వాత తొలిసారిగా వెలువడిన సమగ్ర పరిశీలనపై అమెరికా సైనిక దళం పరిశోధకా విభాగం ఉప ప్రధానాధికారి బ్రిగేడియర్ కర్నల్ ముల్రేగిగ్ తయారుచేసిన 270 పేజీలు నివేదికలో సైనికంగా నిర్ణయించారు.

సైనిక దళం గూఢచారి శాఖ విభాగ నిర్ణాయకవిభాగంలో సీనియర్ అధికారి హెర్బర్ట్ బోల్ కోకపై కర్నల్ గ్రిగ్ తన నివేదికను పెట్టి ఉంచారు.

సోవియెట్ మార్షల్ వి డి. సోకోలావస్కీ సంపాదకత్వాన గత సెప్టెంబర్ లో మాస్కోలో వెలువడిన "సైనిక వాదనం" అనే పుస్తకంపై కర్నల్ గ్రిగ్ వ్యాఖ్యానం బాహుళ్యపుస్తకంలో మార్షల్ రాశారో ఎస్కి. 14 మంది ఇతర ఉన్నతాధికారుల వ్యాసాలు ఉన్నాయి. అందులో వెలిబుచ్చిన అభిప్రాయాలకు ప్రభుత్వం ఆమోదం ఉండడం తత్ఫలితంగా సిద్ధాంతాలకు సంబంధించి 16 మంది రచయితల పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వెలిబుచ్చారని. ఇది చాలా అసాధారణమైన విషయమని కర్నల్ గ్రిగ్ పేర్కొన్నారు.

అరబ్ సమాఖ్య సమష్టి సైనికబలం ఏర్పాటు; చర్చలు వాయిదా

కైరో, మే 4 (పి పి)

ఈజిప్ట్ సిరియా ఇరాక్ మూడు అరబ్ రాజ్యాలుగల ఐక్య అరబ్ రిపబ్లిక్ సమాఖ్య సమష్టి సైనికదళం ఏర్పాటువిషయంపై తొలిదశలు నిరవధికంగా జాయిదా పడ్డట్టు ఈజిప్ట్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.,

అరబు ఈ చర్చలు ఈ నెల ఇరవై తేదీన జరగవలసి ఉన్నవి. కానీ ఇక ఈ చర్చలు తరువాత జరుగుతాయని మధ్యప్రాచ్య వార్తా సంస్థ ప్రకటించింది

ఈజిప్ట్ పూర్తిగా విలీనం కావాలని కోరే సిరియా సుంకిత్వర్గ సభ్యులు రాజీనామా చేసినట్టు ఇక్కడకు వార్తలు వచ్చిన అనంతరం ఈ ప్రకటనచేయడం జరిగింది సిరియా మంత్రివర్గంలో ఇరాక్ సోషలిస్టుపార్టీ సభ్యులు మాత్రమే మిగిలారు ఈజిప్ట్ లో పూర్తిగా విలీనం కావడానికి ఈ పథకం సుముఖంగా లేదు

సిరియా మంత్రివర్గ సభ్యులు రాజీనామా చేసినట్టు సమాచారం అందిన 12 గంటల్లో ఈజిప్ట్ రేడియో ఈ వార్తా ప్రసారంచేసింది. అయితే దీనిపై ఎట్టి వ్యాఖ్యానమూ చేయలేదు.

ఇండియా పట్ల పాశ్చాత్య దేశాల ఆదరాభిమానాలు

న్యూఢిల్లీ, మే 4

కొరియాల మహాయాత్రలో భారత దేశం ఈవారు పేర్వేరు బాటల కూడలి స్థలంలో ఉంది ఇందుకు ముఖ్య కారణం ఒకటి ఉంది ప్రపంచంలో అన్ని దేశాలవారి దృష్టి కూడా ఇప్పుడు భారత దేశం మీదనే ఉంది అంతేకాదు ఇతరులతో పొత్తులేకుండా ఒంటరి జీవితం గడపడం అనేది బూజు పట్టిన సిద్ధాంతమయిపోయింది ఈవారు ప్రపంచ శాంతికానీ, లోగళాగ్యాలు కానీ వేర్వేరు అంచాలుగా విడగొట్టడానికి సాధ్యపడదన్న విషయం గుర్తించని వారు ప్రపంచంలో నేడు బహు స్వల్పం. ఈ విశాల ప్రపంచంలో ఎక్కడో ఒక మూల చిన్న కలహం జరుగుతే దేశాలు, ఇతరులు దానిని విస్మరించి ఊరుకోడానికి వీలులేదు యుద్ధాలలు యావత్ప్రపంచాన్ని చుట్టుముట్టకుండా ఉండాలి అందుచేతనే ఎందరెందరో ఢిల్లీ వస్తూఉంటారు. మన దేశంలో అంతర్గత పరిస్థితి తీరుతెన్నులు ఎలాంటివో తెలుసుకునేందుకూ, వారి వారివల్ల ఏర్పడిన సమస్యలను ఎదుర్కొనేందుకు మనం ఏమేం చేసింది గమనించడానికీ తామరుకునే వసాయాన్ని ఏ విధంగా ఎక్కడ అందచేయాలి అన్న సంగతి తెలుసుకోడానికిగాను. ఈ వచ్చే వారందరూ కేవలంఒక్క రాజ్యకూటమికో చెందినవారు కాదు. అందుచేత ఏ రాజ్యకూటమికీ చెందకూడన్న మన విధానం మన రాజకీయ దృక్పథానికి నిజంగా ప్రాతిపదిక కాదు అని ఏదో పైకి చూపుతున్న నటన మాత్రమేనని పోవడానికి అవకాశం కూడా లేకుండా పోతున్నది.

బ్రిటిష్ రక్షకబలాల సిబ్బంది ప్రధాని హరోల్డ్ మాక్మిలన్ మొన్న మంగళవారం వాడు ఢిల్లీవచ్చారు వారి రాకకు కారణం ఏమిటి అని వివరించడానికి పూనుకోవడం అనవసరంఎందుకంటారా అయిన అంటే మనకు ఎంత అభిమానమో మన దేశంపట్ల ఆయనకు కూడా అంతటి గాఢమయిన ప్రేమాభిమానాలు ఉన్నాయి కైనప్పటికీ స్థితిలో ఉన్న మన దేశపు బ్రిటిష్ తో ఆయనకుగల సంబంధంతో పర్యవసిస్తే ఈ అభిమానం స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి గవర్నర్ జనరల్ గా ఆయన తన పదవికి ఎంతో కీర్తిప్రతిష్ఠలు గడించుకున్నారు. పై బాధల్లో వచ్చిపడిన కెడదను ఎదుర్కొని మనం ఏవిధంగా నిలబడింది ఇప్పుడు ఆయన స్వయంగా తెలుసుకోగలుగుతున్నారంకే అది కేవలం మైత్రి దృక్పథంతోనే

బ్రిటిష్ ప్రభుత్వంలో కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ కరాచీనుంచి మొన్న ఢిల్లీ చేరుకున్నారు కామన్వెల్త్ అనేరాజ్య సముదాయంలో కేవల ఉమ్మడి ప్రయోజనాలను పెంపొందించడానికి ఆయన కృషిచేస్తున్నారు

ఈసముదాయంలో దేశాలన్నీ తనిసేర్చి ఉంచే ఆ అవిర్వచనీయమయిన సూత్రాన్ని పదిలపరిచి, పటిష్టం చేయవలసి ఉంది దానికి జీవం పోయవలసి ఉంది కామన్వెల్త్ అనేది శాంతి స్థాపనకు పాటుబడుతుంది భారత దేశానికి ప్రాముఖ్యం వాటిల్లినట్లయితే శాంతి స్థాపన ధ్యేయానికి హానికలుగుతుంది గనక శ్రీ శాండ్స్ కూడా అందోళన చెందుతారు దీనిని గురించి

ఇక పరిగా నిన్న సాయంకాలం భారత రాజధాని చేరుకున్నారు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ ఆ దేశానికి చెందిన ఉన్నతాధికారులు అనేక మంది ఆయనతో కూడా వచ్చారు శాంతి సమయంలో ప్రజల శ్రేయోభివృద్ధికే కాకుండా మనం పైనిక రీత్యా సన్నద్ధులంగా ఉండడానికి కూడా ఎంతో దోహదం చేసిన ఒకానొక దేశపు ప్రతినిధిగా వచ్చారాయన కరాచీలో "సెంటో" రాజ్యాల ప్రతినిధుల సంప్రదింపులకు హాజరై పరిగా అక్కడి నుంచి ఢిల్లి వచ్చారు. శ్రీరస్క్ శ్రీశాండ్సులు ఇద్దరూనుకనక ప్రాంతీయ ప్రాతిపదికపైన ఏర్పాటైన సంస్థం పరిమిత ప్రయోజనాలనుమిటో ప్రపంచమొత్తంమీద శాంతిధర్మతలను కాపాడాలి అంటే అనుసరించ వలసిన తంత్రము ఏమిటో వారికి చక్కగా మనస్సులో మెదులుతూ ఉంటుంది ఉన్న సమస్యలను ఒక దానితో ఒకటి సంబంధంలేకుండా చేసి కూర్చో పెట్టకుండా, ప్రస్తుతం యుద్ధ అవసరాల దృష్ట్యా మాత్రమే సమస్యలను ఆలోచించడానికి కూడా వీలులేదు కరాచీలో జరిగిన "సెంటో" రాజ్యాల సంప్రదింపుల ఫలితంగా ఒక్క విషయం బయటపడిపోయింది మన దేశంపైన చైనా జరిపిన దురాక్రమణ తీరు తెన్నులను గురించీ, దానిలో ఇమిడి ఉన్న పరిణామాన్ని గురించీ ఈ దేశాలమధ్య అభిప్రాయ భేదాలు ప్రత్యేకంగా వ్యక్తమయినాయి.

దీనికితోడు ప్రపంచాన్ని ఈవారు కలవర పెడుతున్న ప్రధాన సమస్యలో ఏమీ చేసిన లేని ఒక వివాదం సంగతి ఈ దర్శల్లో తలఎత్తింది శాశ్వతీరు వ్యవహారం ఉన్నట్టుంది విజృంభించింది పిరి సమాలోచనల్లో.

ఇప్పుడు ఢిల్లిలో ఉన్న పెద్దల కృషి సర్వసమానం ఎలా ఉండబోతున్నదో ఏదో ఫల ప్రదమవుతుందనే ఆశిద్దాము వారికి కావలసినంత సామర్థ్యంఉంది రాజనీతి కోవిదులు కూడాను వారు. కనక అసలు వ్యవహారంతో అట్టే సంబంధంలేని ఒక అంశమూలంగా అది మన్నిత్తంగా నిలబడిఉన్న శాంతికి హాని కలగనిచ్చేదాకా రావడం అనేది అసంభవమనే అనుకోవచ్చు ఈ మధ్యలో ఏది ఏమైనా ఏ కూటమికీ చెందరాదన్న ప్రధాన సూత్రానికి మాత్రం నష్టం జాటిల్లబోదు అంతర్జాతీయ సమస్యలమీదగురించి పని బయటదృష్టితో ఆలోచించాలి అంటే ఏ రాజ్య కూటమికీ చెందక పోవడం అన్న సిద్ధాంతం అవసరమన్న సంగతి ఇటు పశ్చిమరాజ్యాల వారూ అటు కమ్యూనిస్టు దేశాల వారూ కూడా గుర్తించారు బయట నించి వచ్చిపడే దాడులనుంచి మన స్వాతంత్ర్యం సమగ్రతలను కాపాడుకుని సామాజికంగానూ ఆర్థికంగానూ ప్రజలు సుఖంగా జీవించేటట్టు చూడాలన్న లక్ష్యాన్ని పాదిచడం ఎలాగ అన్నదే మనకుగల ముఖ్యసమస్య ప్రస్తుతం ఢిల్లీలోఉన్న మన మిత్రులకు ఈ విషయమై అనుమానాలేవీ ఉండడానికి వీలులేదు.

సైనిక సామగ్రి కొనుగోలులో అమెరికా రక్షణ శాఖ "స్వదేశాభిమానం"

వాషింగ్టన్కు బ్రిటిష్ ప్రభుత్వం ఆక్షేపణ

లండన్, మే 4 (ఎ పి)

విదేశాలనుండి రక్షణ సామగ్రి కొనుగోలుపై అమెరికా రక్షణశాఖ పూర్తిగా ఆంక్షలు విధిస్తున్నదనిబ్రిటిష్ ప్రభుత్వం అమెరికాకు ఆక్షేపణ తెలియ చేసింది

ఈ సమస్యపై కెన్నెడీప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో చర్చలు జరుపుతున్నట్టు వాణిజ్య వ్యవహారాల బోర్డు నిన్న ప్రకటించింది

రక్షణ సామగ్రిని కొనుగోలులో బ్రిటిష్, ఇతర విదేశ సంస్థలపట్ల వివక్షత చూపి, అమెరికాలోత్పత్తి అయిన వస్తువులనే కొనుగోలు చేయాలన్న విధానం అనుసరిస్తున్నదని ఉత్తర ప్రత్యుత్తరాలలో బ్రిటిష్ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది.

స్వదేశంలోని దరఖాస్తులు విదేశ పెండర్లు 60 శాతం తక్కువ ఉండాలని అమెరికా రక్షణ శాఖ కోరడమే చిక్కులకు మూలకారణం ఒకవాడు విశేషంగా లాభాలు ఆర్జిస్తుండిన బ్రిటిష్ పారిశ్రామికసంస్థల వ్యాపారం ఇందువల్ల బాగా దెబ్బతినగలదని లండన్ వర్గాలవారు భావిస్తున్నారు

బేసిక్ విద్యావిధానం వైఫల్యం

శిక్షితులైన ఉపాధ్యాయులకొరతే కారణమని శ్రీమాలి వివరణ

ఇందోర్, మే 4 (పి టి ఐ)

బేసిక్ విద్యావిధానం విఫలం కావడానికి సమర్థులైన ఉపాధ్యాయులు లేకపోవడమే ముఖ్య కారణమని కేంద్ర విద్యాశాఖమంత్రి డాక్టరు కె యల్ శ్రీమాలి నిన్న ఇక్కడ చెప్పారు

డాక్టరు శ్రీమాలి భోపాల్ నుండి విమానంలో ఇక్కడకు వచ్చినవెంటనే విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు

బేసిక్ విద్యావిధానంలక్ష్యం మంచిదే కాని కొంతకాలంపాటు సమర్థులైన ఉపాధ్యాయులు లభ్యం కాలేదని అసలు లక్ష్యాన్ని విడనాడడం తగదు అని అన్నారు శ్రీమాలి

బేసిక్ విద్య కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరిచే విమితం సమర్థులైన ఉపాధ్యాయులను తయారుచేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని ఆయన తెలియచేసారు దేశంలోని ఉపాధ్యాయుల శిక్షణా కళాశాలలలో బేసిక్ విద్యా విభాగానికి ప్రాధాన్యం కలిగిస్తూ పాఠ్యప్రణాళిక సవరణకు ఉద్దేశించిన పథకం ఇందులో ముఖ్యమైనదని డాక్టర్ శ్రీమాలి పేర్కొన్నారు

మూడవ పంచవర్షప్రణాళికకు దేశంలోని ఉపాధ్యాయుల శిక్షణా కళాశాల లన్నిటిలో ఈ మార్పు అసలు అరగకలదని కేంద్ర విద్యాశాఖ మంత్రి చెప్పారు

పాఠశాలలలో కొన్ని సెక్షన్లలో బేసిక్ విద్యా విధానానికి ప్రాధాన్యం ఇవ్వ వలసినదిగా రాష్ట్రప్రభుత్వాలకు కోరే పథకం కూడా ఒకటి కలదని డాక్టర్ శ్రీమాలి తెలిపారు

రవీంద్ర కళామందిర్ కార్యవర్గ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

గూడూరు మే 4

శ్రీ అనపల్లి సుబ్బరామరెడ్డి అధ్యక్షత క్రింద గత శనివారం వారు జరిగిన రవీంద్ర కళామందిర్ ఎన్నికలు జరిగినవి శ్రీ పొన్నలూరు కోటిరెడ్డి (అధ్యక్షులు) శ్రీ ఎ సుబ్బరామరెడ్డి (ఉపాధ్యక్షులు) శ్రీ పై అయ్య ప్రధానకార్యదర్శి శ్రీ ఎ గోపాలరెడ్డి (సంయుక్త కార్యదర్శి) శ్రీ కె వి రంగనాథం (కోశాధికారి) శ్రీయుతులు కె రంగనాథం ఎ సుబ్బరామరెడ్డి వి కృష్ణస్వామి జి వి రమణయ్య కె రామయ్య డి రామకృష్ణారెడ్డి ఎం సుందర రామరెడ్డి కె రామయ్య టి రామమూర్తి పై వెంకటకృష్ణారెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు

అత్యవసర పరిస్థితులలో బ్యాంకులను జాతీయం చేయాలి

వ్యవసాయ కార్మిక యూనియన్ అభ్యర్థన

హైదరాబాదు, మే 4

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల యూనియను వార్షిక సర్వ సభ్య సమావేశం రాజేంద్రనగర్ లో శ్రీ కె కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వపు ప్రస్తుత పన్నుల విధానం వట్టి అసమర్థతని ప్రకటిస్తూ తీర్మానించారు జాతీయ రక్షణకు పంచవర్ష ప్రణాళికలకు కావలసిన ధనం సేకరించటానికి బ్యాంకులను జాతీయం చేయాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో అరెస్టు చేయబడిన జాతీయనాయకులను కమ్యూనిస్టు సభ్యులను విడుదల చేయాలని తీర్మానించారు.

ఆంధ్రభూమి వినోదవాఙ్మయపత్రిక

ఆదివారం 5-5-1963

చరిత్ర గతిని మార్చిన గూఢచారులు

3

(బుధవారం సంచికి తరువాయి)

అతను ఘాడగరి కానేకాడు పరికదా కాగా కురచ అనే చెప్పాలి కోలముఖం అమాయకుడిలా కనిపించే వాడు విజానికి అతని కార్యకలాపాల న గతి తెలియనివారికి అతను నలుగురి వంటివాడెవనేఅభిప్రాయం ఇట్టేచూడం గానే కలిగేది.

చూపులకు కనిపించేదాన్ని బట్టి తీర్పుడే అలాంటి అభిప్రాయాలు తప్పని చివరకు తెలడం అనుదేమీ కాదు చరిత్ర గతిని మార్చివేసి, ప్రపన్న యుద్ధ కాండ చెలరేగడానికి కారణ భూతుడుగా కోర్టులో విచారణ జరిగి శిక్షను

కవర్లో కాలసర్పం

పొందిన ఈవ్యక్తి విషయంలో అలాంటి అభిప్రాయాలు పూర్తిగా తప్పే అని ఖచ్చితంగా చెప్పవచ్చు.

అతనిపేరు హారిగోల్. 1950లో అమెరికన్ కోర్టులో అతనిపై విచారణ జరిగింది.

ఇది అంతా 1945 సంవత్సరం నాటి గాథ. అప్పట్లో అణ్వస్త్రాలను గురించి పరిజ్ఞానంకల ఏకకై దేశం అమెరికా ఈ విషయంలో అమెరికాకంటే రష్యన్లు ఐదేండు వెనుకబడి ఉన్నారు

గూఢచారి కార్యకలాపాలలో హారిగోల్డు అప్పటికే పాతికేళ్ళ అనుభవం గడించాడు గూఢచారిగా అతని విలువ అమూల్యం హారికి కాలుగేళ్ళ వయసులో అతని తండ్రి బతుకు తెరువు కోసం ఈ కొత్త దేశానికి తరలివచ్చాడు

1930 ప్రాంతంలో సంభవించిన ఆర్థిక మాంద్యంవల్ల చెలరేగిన పంజా కాస్త జ్వాలలకు పెక్కుమంది బ్రతుకు తెరువులు బుగి అయినాయి హారికి తనమరుగడే ఒక క్లిష్ట సమస్య గా పరిణమించింది ఉద్యోగం దొరికి ఆశలు అతనికి అడుగంటాయి కష్టపడి కూడ పెట్టుకొన్న కొద్దిపాటి డబ్బు కూడా క్రమంగా కరిగిపోయింది

జీవితంలో అలాంటి కష్టకాలంలో హారి రష్యన్ గూఢచారిగా చేశాడు ఈ ఉద్యోగం తోపాటే హారి ఎంతో కష్టమైన శిక్షణ పొందవలసి వచ్చింది. గూఢచారి పని అంటే ఎంతో నైపుణ్యంతో కూడు కొన్నది. ఈ వృత్తికి అవసరమైన మెలకువలన్నీ అతనికి బోధించాడు ఈ వృత్తిలో ఉన్నవారెక్కడికి వెళ్ళాలన్నా దగ్గరవారి అనే ప్రసక్తే లేదు. అలాంటి అడ్డదారులు వలన పరిమృత్యుకాటాలంలోకి కొన్నిసార్లు దారితీయవచ్చు గమ్యస్థానానికి చేరుకోవాలంటే దూరమైన మార్గాన్నే ఎంచుకోవి. కాగా జనసమ్మర్దన ఉండే కోవ్ లేక్-ఈ "జాన్" అని చెబితే ఆశ్చర్యం కలుగవచ్చు న్యూయార్క్ నగరంలోని ఈస్ట్ సైడ్ అనే వాడలో ఒకానొక ప్రత్యేక స్థలంలో ఒకవ్యక్తిని కలుసుకోవలసిందిగా హారిగోల్ కువచ్చిన ఆదేశం తెలుపుతున్నది

ఈ గూఢ సమాగమవామానికి వెళ్ళేప్పుడు హారిగోల్ ఒకచేత ఆకు పచ్చ అట్టగల పుస్తకం రెండో చేతిలో గోవ్స్ ఉంచుకోవాలి ఇక అక్కడికి వచ్చే ఆ రెండో వ్యక్తి దళసరి కళ్ళద్దాలు ధరించి చేతిలో పెన్సిల్ బంతి పట్టుకొని ఉంటాడు

ఈ రహస్య సంకేతాలన్నీ అత్యంత ప్రధానం. ఏ మాత్రం పొరపాటు జరిగినా వర్తమానం మృత్యువేనని హారిగోల్డ్‌కు తెలుసు అందుకనే హారిగోల్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి అవతలి వ్యక్తి తనను గుర్తించడానికి అవసరమైన వస్తువులతో సహా సరిగా నిరీక్షణ కాలానికి న్యూయార్క్ నగరంలోని ఆ బాటల కూడలికి చేరుకొన్నాడు

ఇంతకూ హారిగోల్ కలుసుకోవలసిన ఆ వ్యక్తి ఎవరు? అణ్వస్త్రోత్పత్తి రహస్యాలను రష్యన్లకు అందజేయడానికి అంగీకరించిన అణుశాస్త్రవేత్త క్లాస్ ఫుక్స్ తప్ప మరెవరో కాదు

ఆ విషయం ఘడియలలో హారిగోల్డ్ క్లాస్ ఫుక్స్‌ను కలుసుకొన్నారు అణ్వస్త్రోత్పత్తి విధానాలకు సంబంధించిన సమస్త సమాచారంకల చిన్న కవరొకటి క్లాస్ చేతుల్లోంచి హారిగోల్ చేతులోకి వెళ్ళింది. అయితే అణుబాంబుకు సంబంధించిన పూర్తి వివరాలందులో లేవు

మొత్తంమీద "జాన్" అజ్ఞలమేరకు కొమ్మిదిపార్లు హారిగోల్డ్ క్లాస్ ఫుక్స్‌ను కలుసుకొన్నారు అయితే ఈ సమావేశాలలో హారిగోల్ చేతులోకి వచ్చింది అణ్వస్త్రోత్పత్తి విధిత దళలకు సంబంధించిన గణాంక సమాచారమే వని చెప్పవచ్చు

ఫుక్స్ హారిగోల్డ్‌ల ప్రథమ సమావేశం జరిగిన ఒకటిన్నర సంవత్సరాలకు తుదిసమావేశం జరిగింది అణ్వస్త్రరహస్యాలు పూర్తిగా రష్యన్లకు లభించాయి

తుది సమావేశంలో అమెరికన్ అణ్వస్త్ర పరిశోధనా రహస్య కేంద్రం ఉన్న కాంటాఫెలో జరిగింది. కాంటాఫే న్యూమెక్సికోలోని ఒక పట్టణం క్లాస్ ఫుక్స్ అప్పుడే పరిశోధనా కేంద్రంలో పని చేస్తున్నాడు

అటువంటి పరిస్థితులలో ఈ సమావేశం ఎంతగా ముఖ్యమైనదో అంగట్టగా మెలగడం ఎంతగా ప్రధానమో

(మిగతా 6వ పేజీలో)

నటరాజ కౌంస్య విగ్రహం

(సౌజన్యం: జర్మన్ మ్యూజియం సౌజన్యంతో)

కమ్యూనిస్టు చైనా నిజస్వరూపం

కమ్యూన్‌లలో ప్రతిసంవత్సరం ఒకసారి ఇచ్చే ప్రభుత్వ నియమితులలో సైనికుడుగా పనిచేయ్యటమే ప్రజలకర్తవ్యం అని చైనా ప్రభుత్వ పత్రిక "పీపుల్స్ డైలీ" 1968-10-4న ప్రకటించింది

ఈ విధంగా ప్రజల మండి శ్రమను పిండడమే చమటక్రక్కించి అధికపని చేయించడం పూనుకున్నారు. ఈ పరిణామం గ్రామసీమలలో తీవ్రమైన అసంతృప్తి వుత్పత్తిచేసింది. పనిలో స్వేచ్ఛత కనుపించకూడదు ఇష్టమొచ్చిన పని అడగరాదు, ప్రభుత్వం పనిఇస్తే ఎంతకాలం పని చెయ్యమంటే ఎంతకాలం ఇస్తే నోరు మూసుకుని మూగమనుషులలా అంతకాలంవరకూ ఇదిగాదంటూరాదు పనిలేదు-తిండిలేదు "కమ్యూనిస్టు స్వర్గమును పృష్టించును ఇంతకన్నా నిరంతర తీవ్రత అవసరం" అని 1968. 11. 20 పీపుల్స్ డైలీ ప్రకటించింది. అంతటితో చాలదో అన్నట్లు పనిలో పాటిస్తున్న క్రమశిక్షణను అధికక్రమను గుంజివేయుమ ఒక పథకంవేశారు దీనివే పాక్ "లేబర్ అన్నారు నగటువద్దతిన- మక్తావద్దతిన పని అప్పగించడం- అదిరంగా పనిచేసే వారికి కొంత అధిక కూలి గిట్టుతుంది కానీ ఇతరులుఅట్టివారితో పోటీ పడేట్లు ప్రోత్సహించడం ఈ పద్ధతిని దీనివి

జి. సి. కొండయ్య

ఎం. ఎల్ ఏ

పని పాలకవరం నిర్ణయిస్తుంది కుటుంబ జీవిత మంటూ లేదు పిల్లలకూ తలులకూ సంబంధంలేదు పాలు ఇచ్చుటకు నియమిత కాలంలో సమంటూరు కార్యాలయాలు నియమిత కాలంలో మాత్రమే కలుస్తుంటారు ఎందుకంటే వివిధ రంగాలలో పనిచేస్తుంటారు కానీ ఇట్టి సమయాలు కూడా ప్రభుత్వం కాలమును నిర్ణయిస్తుంటారు భోజనాలు సమిష్టి శాలల్లో తినాలి ఛాన్సికి టిక్కెట్ పద్ధతి వుంటుంది.

మనిషిదొరికే సరిపడిన కష్టబట్టి రకరకాలభోజనం లభించుతుంది అందరికీ ఒకేరకమైన భోజనం అనే ప్రశ్నే లేదు. తక్కువరకం తిండితినేవారు అధికసంఖ్యాకులు దీనివైపున "నైసాంతెడ్ లీ" అనే పత్రికలో (1968-11-4) ఒక యువకుడు వ్రాసిన ఉత్తరంలో "పని అవుపేసెబల్ శబ్దంతో లోకజీవాలాలకు పోతాం. అక్కడ దొరికినదే బాలిచాలని తిండి అయితే దానినిండా రాళ్ళు కూరలు చూద్దామా కాయలపానిన అందులో గడ్డిమేడు జడివిని విశ్రాంతి లేకుండా పనికి పిలిచేబెల్ శబ్దాలతో పొలాలకు పరుగు" అని చెప్పుకున్నాడు చీకటితో శబ్దలువేసే లౌడ్‌స్పీకర్ అరుపులకు లేస్తారు. బాలకృష్ణాలను నియమిత కాలంలో తీర్చుకోవాలి పనికి తిరిగి శేష చిన్నిపిస్తుంది ఇదీ వరుస పని నుండి వచ్చిన తర్వాత ప్రబోధ తప్పని పరి. కమ్యూనిజం-అమెరికా సామ్రాజ్యవాదం-విప్లవ విమానాలు వగైరా విషయాలపై గంటలతరబడి ఉపన్యాసాలు సైనా ప్రజలకు నిదిలక్కువైనా ఆపార్టీశలూ వినిపించే లౌడ్‌స్పీకర్ల రోదమాత్రం కావలసినంత దొరుకుతుంది ఇదికాక కవంతులైనవారికి నిర్బంధంగా సైనికశిక్షణ కూడా ఇస్తారు కమ్యూన్‌లోవచ్చిన ఫలితాన్ని యీకొంతిధంగా పంచుతారు. 1958 లోవచ్చి పగటు పంటలో 70 వంతులు పనివారికి పంచాలన్నారు 1957కుఇది 58వంతులకు దిగింది అప్పుడు పగటు పంటలో 70 వంతులు రక్షణనిధి పెట్టు బడిఖర్చుకోంద తీసుకొని మిగిలిన 30 వంతులుమాత్రమే పనివారికి పంచుతారు యీముప్పదివంతులలో పనానపంపకప్రశ్నే లేదు పనిలో రకరకాల నైపుణ్యం పాంచేతికళక్త పనివ్యవధానం ప్రధానంగానూ అవాడు రాజకీయాలలో మాపై చొరవ వగైరాలపై వివిధ రకాల కూలిరేట్లు ఆధారపడతాయి. కమ్యూనిస్టు ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి ఈవిధానమే కాకుండా పెద్ద పాత్రుల్లు-కృత్రిమ ఎదువులు - ఇతర ఎన్నో వసతులు కలిగించి మన్నయిన్నిం చారు యీ కారణాలవల్ల విప్లవానికి ముందున్న భూమికన్నా ఎక్కువ పాగులో పెట్టబడింది ప్రభుత్వశిక్షణ ప్రకారం పాగులోమన్న భూమి గతంలో 100కి 20వంతులు నీటి పాగుక్రింద ఉండేదని ఇప్పుడది 60 వంతులకు పెరిగిందని ప్రకటించారు, యీ ప్రకటనల ఆధారంతో పెరిగిన వుత్పత్తిని లెక్కిస్తే విస్తీర్ణం పెరగడంద్వారా వుత్పత్తి పెరిగిందేకాని ఇతరం కాదని స్పష్టమవుతుంది. 1938 వంటస్థాయిని దాటి ఉత్పత్తి పెరగలేదని స్పష్టమయింది. సాలుకు 1వ్వరకోటి జనాభా పెరుగుతున్న అదేతరంలో చాదావు రెండుకోటి మంది వివిధ సైనికరంగాలలో ఉంటున్నప్పుడు ఒకకోటికి పైబడి కమ్యూనిస్టుసభ్యులు-వీరికి అండగా ఉంటున్న వివిధశాఖలలోని మరిరెండు కోట్లమందికి మంచి తిండిదొరకాలి దీనికితగినటు నిలకడలేని వ్యవసాయక సంస్కరణలు నిరంతర ప్రకృతి అవరోధాలతో ఆదేశ ప్రజల తిండి సమస్య తీరని బాధ అయి కూర్చుంది కానపిన దా వ్యాపిత శాస్త్రవంతుకు తక్కువలేకుండా ఇతర దేశాలనుంచి తెప్పించుకుంటేనే చైనీయులు పోటాపోటీగా బ్రతకగలరు.

ఇతనైవరిత్యంగాసాగిన యీ విధానాలు-వాటిగమనంలో అనూహ్య పరిణామాలు కలిగిచకుండా వుండలేవు. 1958 అలరుకి పరిస్థితులు విషమించాయి మావోయిస్టు మావుకొండంతమందికి- యానాన్ ఎదుట అడవుల వరకూ మధ్యనైనా గడ్డి భూములు నుండిపొంగి హేసముద్రతీరంవరకూ చైనీయుల ఆందోళనలో పెట్టి- అలా చేయడానికి పురికొల్పింది ఒకే ఒక సమస్య

(మిగతా 4వ పేజీలో)

నాగార్జున క్షేత్రం-(1)

చుట్టూమట్టి మేకలవంటి పర్వతశిఖరాలు-మధ్యలో పనిబిడ్డలా నిద్రపోతున్నలోయ - దూర దూరంగా కృష్ణానది మర్మరధ్వని - "నాగార్జున కొండ" లోయలో అడుగుపెట్టిన బాటసారికి-అదొక మరుగుపడిన మంత్రలోకంలా కనిపిస్తుంది ఇప్పుడక్కడ ఎవరూ ఉండరు....పరిశోధనలు జరుపుతున్న పురావస్తుశాఖ ఉద్యోగులు-వారిసిబ్బందీ తప్ప. కానీ ప్రతివిత్యం దేశం నలుమూలలనుంచి, దేశదేశాల నుంచి యాత్రికులువచ్చి ఈ మహాచారిత్రిక క్షేత్రాన్ని సందర్శించి వెళుతూ ఉంటారు. నాగార్జునకొండ లోయలో నడుస్తూ వెళుతూఉంటే నిజంగానే ఏమంత్రలోకంలోనో నడుస్తున్నట్టుగానే ఉంటుంది అడుగుతీసి అడుగువేస్తూ ఉంటే ఏదో బాధ. దిగులు ఉత్కంఠత కలుగుతాయి మన అడుగుపడేచోటు ఒక బౌద్ధయతి ధర్మోపదేశాలు చేసిన పునీతవిహారభూమి అయిఉండవచ్చు ఒక మహాచైత్య శయనాగారమే అయి ఉండవచ్చు. రాజకుమారుల క్రీడాస్థలి కావచ్చు. అడుగడుగునా కొత్తచింతలు ధర్మబోధలు-రాజ్యతంత్రాలు-హోమ ఋక్కులు మనల్ని వలకరిస్తాయి. నిలవేస్తాయి. మమ్మల్ని మరి చాలాసేపు ప్రశ్నిస్తాయి.

ఆచార్య నాగార్జునుల నివాసభూమి

ఆ ఆచార్య నాగార్జునులు తమ శేష జీవితాన్ని ఇక్కడ వెళ్ళబుచ్చడంవల్ల ఈస్థలానికి నాగార్జునకొండ అన్న పేరు వర్ధిల్లింది. శాతవాహన చక్రవర్తుల పాలన శాతకర్ణి పరిపాలన కాలిస్తూ వచ్చిన దివాలలో ఆచార్య నాగార్జునులు ఈ స్థలానికి విచ్చేసి నివాసం ఏర్పరచుకున్నారని మహాయాన బౌద్ధానికి చెందిన మాధ్యమిక పథాన్ని ప్రవచించి ప్రచురితం చేసి తమశేష జీవితాన్ని ఈ పథంలో గడిపివారని చెబుతారు.

రంగనాథ సరస్వతి

ఈలోయలో దాగిన నాగరికతను తొలిగా కనుగొన్నది శ్రీ రంగనాథ సరస్వతి ఉయన పురావస్తు పరిశోధనశాల మదరాసుసర్కిల్ లో ఉద్యోగిగా పనిచేస్తూ ఉండేవారు. 1928 లో ఈస్థలానికి రావడం ఈ స్థలంలో ఒక మహత్తర నాగరికతదాగి ఉన్న విషయాన్ని కనుగొనడం జరిగింది, అనాటి మంచి నాగార్జునకొండ పురావస్తు పరిశోధనశాలవారి పరిశోధనలూ, తత్వవాలు, తదితర కార్యకలాపాలకు కేంద్రమైనది 1928 లో శ్రీలాంగ్ హార్స్ దొరవారు తొలిపరిగా, ఇక్కడ తత్వవాలు జరిపించారు. ఆ తరువాత 1931-లో శ్రీ రామచంద్రన్, ఈ స్థలంలో తత్వవాలు జరిపించారు ఈ తత్వవాలలో అక్కడ శిల్పావశేషాలు విహారాలు బయల్పడాయి

ఇప్పటికీ ఈ లోయలో తత్వవాలు సాగుతునే ఉన్నాయి. నాగార్జునసాగర్ డామ్ నిర్మాణపనితంగా ఈలోయయావత్తుజలపారితం కాగల ప్రమాదం ఉన్నదికాన ఇప్పుడు ఈలోయలో తత్వవాలు కార్యకలాపాలు మరింత చురుకుగా కొనసాగింపబడుతూ ఉన్నాయి. ఇటీవల జరిగిన తత్వవాలలో అనాదిగాటి నాగరికత చిహ్నాలు ఎన్నో ఈ

బెల్లంకొండ రామదాసు

లోయలో బయటపడినవి కూడా.

పాతరాతియుగం నుండి మధ్యయుగం వరకూ గల అనేకచిహ్నాలు ఈ తత్వవాలలో బయల్పడినవి. "రాతనగుళ్లు" మొదలైన విశేషాలు బయట పడినవి.

ఇక్ష్వాకుల యుగం

ఈలోయలో తత్వవాలలో బయల్పడిన కొన్ని చిహ్నాలమట్టి. ఇక్కడ ఇక్ష్వాకులనే పేరుగల ఒకరాజవంశం మూడవ శతాబ్దంలోపరిపాలన చేసినట్టు ఊహించడానికి వీలవుతున్నది. ఈఇక్ష్వాకులు. (అమరావతి) ధాన్యకటకం రాజధానిగా చేసుకుని దక్షిణాపథంలో రాజ్యపాలన కానిస్తూ వచ్చిన శాతవాహనులకు మొదలు సామంతులుగా ఉండేవారు.

శాతవాహనులపామ్రాజ్యంవిశీర మైనచిన్నమైన విదప ఈ సామంతులంతా తమకుతాము స్వతంత్రరాజులుగా ప్రకటించుకుని వేరువేరు ప్రాంతాలలో రాజ్యాలు స్థాపించుకున్నారు. ఈవిధంగానే శాతవాహనుల చక్రవర్తులకు సామంతులుగాను పేవారితులుగాను. ఉండిన ఇక్ష్వాకులుకూడా తమ స్వాతంత్ర్యాన్ని నెలకొల్పుకున్నారు. ఇక్ష్వాకులలోనైన శ్రీ శాంతమూలుడు శాతవాహన చక్రవర్తుల కొలువులో ఉంటూవుండి శాతవాహన చక్రవర్తులలో కడపటి వాడైన పులమావి చక్రవర్తినిటడించి తన స్వాతంత్ర్యాన్ని నెలకొల్పుకున్నాడు. నాగార్జునకొండలోని కొన్ని పాత్రికశాసనలేఖనాలను బట్టి అయిదుగురు ఇక్ష్వాకులాలు "విజయపురి" రాజధానిగా ఈ నేలను పాలినట్టు తెలుస్తూ ఉన్నది. శ్రీ శాంతమూలరాజు అశ్వమేధయాగం చేసినట్టు కూడాకొన్ని శాసనాలు తెలుపుతూ ఉన్నవి. శాతవాహనులపై తన విజయానికి చిహ్నాంగాను. ఇతర ఇరుగు పొరుగు రాజ్యాలను తన శతత్రాధ్యాయలో కలుపుకున్నందుకు గుర్తుగాను శ్రీ శాంతమూలుడు అశ్వమేధయజనం జరిపి ఉండవచ్చు నని ఊహించడానికి వీలుకలుగుతున్నది

బ్రాహ్మణ, బౌద్ధనాగరికతల సమన్వయం

ఇటీవల ఈ సంవత్సరాలలో జరిగిన త్రవ్వకాలలో, బ్రాహ్మణ బౌద్ధ నాగరికతలకు సంబంధించిన అనేకవిశేషాలు బయల్పడినవి. ఇందువల ఇక్ష్వాకు రాజవంశానికి చెందిన మరికొన్ని నూతన వివరాలను తెలుసుకోడానికి కూడా అవకాశం ఏర్పడింది. మూర్తి పరిజ్ఞానానికి సంబంధించిన కొన్నిస్వల్పవిశేషాలు, వాటి జాణిజ్యానికి చిహ్నాలైనకొన్ని జాడలు బట్టిచూస్తూ ఇటలీ సింహళ దేశాలతోకూడా వాణిజ్యం నడిచినట్టు తెలియవస్తున్నది ఇక్ష్వాకులజాలజాలం వాటిమరొక విశేషమేమంటే ఇక్ష్వాకు రాజులు బ్రాహ్మణ మతానుయాయులై అగ్నిష్టోమము వాజపేయము అశ్వమేధము మొదలగు వేదక్రతువులు చేయగా, వారి రాణులు బుద్ధదేవుని

(మిగతా 4వ పేజీలో)

[క్రిందటి ఆదివారం తరువాయి]

సీరియల్ కథ:

ఎవరివిడ?

పర్మిల పెళ్ళి శుభ లేఖలు స్కూలులో అందరికీ అందాయి. ఒక రోజు రామమూర్తి స్టాఫ్ రూమ్‌లో ఒంటరిగా కూర్చుని ఏదో నవల చదువుకుంటున్నాడు సత్యవతి శుభ లేఖ పట్టుకొచ్చి రామమూర్తి ముందు టేబుల్ మీద పడేసి కూర్చోంటూ "మీరు వెళుతున్నారా" అంది

చేతిలో పుస్తకం మూసి "ఎక్కడికి" అంటూ తన ముందు పడి ఉన్న శుభ లేఖని చూసి అర్థంచేసుకుని "ఓహో! పర్మిల పెళ్ళా!" "అందరం వెళదామనే" అన్నాడు రామమూర్తి.

"నన్ను కూడా రమ్మంటారా తప్పకుండా?"

"ఇక అది మీ యిష్టం.... నేను తప్పకుండా రమ్మనడమేముంది?"

"వాకు వరిగా ఇలాంటివి తెలియవు.... ఈ స్కూలులో అందరికీ వాకు మీరంటేనే గౌరవం ఎక్కువ. మీరు అలా చించి గట్టిగా రమ్మంటే వస్తాను."

"ఈ విషయంలో ఒకరి సలహా బలవంతం ఏ ముంటాయండి! మీకు మీద ఆలోచించుకోవాల్సిన విషయం. మనతోపాటు పని చేస్తోంది గమక, స్నేహ రీత్యా వెళ్ళడం మంచిదే"

"సమోనండి ఇలా పది మంది వెళ్ళే వాటికి నలుగురిలోకి వెళ్ళాలంటే వాకు మొహమాటంగా ఉంటుంది .... మనమిద్దరం ఇందాకా డబ్బు అడిగారు. అందుకూ కలిపి ఏదైనా పెద్ద వస్తువు కొని పెట్టాలని చేసే కాబోలుంది. తలా ఒకటి చిన్న చిన్నవికొని ఇచ్చే కంటేనని అన్నారు .... నాకంతు డబ్బు నేరిచ్చేస్తాను .... నన్ను క్షమించాలి అంటూ సత్యవతి బాగ్ తెరిచింది డబ్బు తీయడానికి.

ఇంతలో మనతి లోనలికొచ్చింది. "ఇదుగోండి" అంటూ డబ్బు సుమతికి ఇవ్వబోయింది సత్యవతి

"అబ్బే! డబ్బుదేనికి మీకు రావడం ఇష్టంలేనప్పుడు?" అంటూ తీసుకోలేదు. సత్యవతి ఇక మాట్లాడకుండా అక్కడి నుంచి లేచి వెళ్ళి పోయింది.

"పర్మిలా ఈవిడా మాటా మాటా అనుకున్నారా ఎప్పుడైనా" అన్నాడు రామమూర్తి కాస్త కుతూహలంగా.

"ఇంకా నయ్యం .... తన్నుకున్నారా అని అడగ లేదు! అవిడ తరవోయే అంత వేళ చెప్పేదేముంది? స్కూలులో అందరిలోకి నేనంటేనే అవిడికి గౌరవమట. అందుకని వెళ్ళి రమ్మంటారా అంటూ సలహా అడిగారావిడ. నిజం చెప్పొద్దూ! అలా అవిడ పని కట్టుకుని వస్తే ప్రత్యేకంగా అడిగే టప్పటికి కాస్త సంతోషం వేసిన మాట నిజం కాస్తవం. కాలిని తక్కువగా, "తలే! ఇంకా రమ్మంటారా అని అడుగుతున్నారా? తప్పకుండా రండి .... ఎప్పుడూ మనకి స్కూలులో పాఠాలతోనే సరిపోతుంది కుటుంబ సాగాకబుర్లు చెప్పుకోవడానికే కావడం లేదు ఈ పెళ్ళి రూపేణా అయినా అందరు కలిసి సరదాగా గడపొచ్చు కాపెపు" అన్నాను. అంతా విని "వాకు రావడానికి వీలు పడదేమోనండి" అంది"

"సరి! మీలాగే నేనూ ఉన్నిపోయాను నన్నూ అలాగే గౌరవించి అడిగేటప్పటికి .... ఒక వేళ పెళ్ళికి వెళ్ళడానికి కుదరదనే అనుకుంటాం అయితే దానికిందరి సలహాలు. ఇంత ఆర్భాటమూ దేనికి?"

